RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి201 పేజీలు 04 బుధవారం07 జనవరి2026

# తెలంగాణలోనూ మళ్లీ జిల్లాల పునర్వ్యవస్థీకరణ




మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో గత ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజన ఏమాత్రం శాస్త్రీయంగా లేదని, దీనివల్ల పరిపాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ.. గత పాలకులు ప్రజల విజ్ఞప్తులను, భౌగోళిక పరిస్థితులను పక్కనబెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం, కేవలం అదృష్ట సంఖ్యల ఆధారంగానే జిల్లాలను, మండలాలను ఏర్పాటు చేశారని విమర్శించారు. దీనివల్ల ఒకే నియోజకవర్గంలోని మండలాలు వేర్వేరు జిల్లాల పరిధిలోకి వెళ్లాయని, ప్రజలు తమ పనుల కోసం వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత జిల్లాల ఏర్పాటు వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను సరిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి తెలిపారు. ప్రజా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాన్ని మరోసారి శాస్త్రీయ పద్ధతిలో పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాల వారీగా ఉన్న లోపాలు, ప్రజా సమస్యలపై అధికారుల నుంచి ప్రభుత్వం ప్రత్యేక నివేదికలను కోరిందని, ఆ నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని ఆయన వెల్లడించారు.

# కవిత కోసం కదిలిన జనం



మన సాక్షి గొంతుక డెస్క్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంటి వద్దకు భారీ సంఖ్యలో ఆమె అభిమానులు చేరుకున్నారు. 'తెలంగాణ జాగృతి'ని రాజకీయ శక్తిగా మార్చబోతున్నామని ఆమె ప్రకటించిన వెంటనే, రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నేతలు, ఉద్యమ కార్యకర్తలు భారీగా హైదరాబాద్ బంజారాహిల్స్‌ని ఆమె నివాసం వద్దకు తరలివచ్చారు.తెలంగాణ జాగృతి' రాజకీయ శక్తిగా అవతరించబోతోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించిన విషయం తెలిసిందే. తెలంగాణ జాగృతి కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు కవితకు సంఘీభావం తెలుపుతూ మద్దతును ప్రకటించారు. అయితే, తనను కలిసేందుకు వచ్చిన జనసందోహానికి కవిత ఇంటి బాల్కనీలో నిలబడి అందరికీ చేతులు జోడించి అభివాదం చేశారు.

# సంక్రాంతి లోపే రైతు భరోసా..



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి కానుక ఇవ్వనుంది. పండుగ సందర్భంగా రైతు భరోసా నిధులు రైతు అకౌంట్లలో జమ చేసేందుకు సిద్ధమవుతోంది.సంక్రాంతి పండక్కి ముందే నిధులు రిలీజ్ చేయాలని నిర్ణయం తీసుకుంది. దీంతో రాష్ట్రంలోని రైతులందరూ త్వరలోనే రైతు భరోసా డబ్బులు అందుకోనున్నారు. యాసంగి సాగు కోసం ఈ పెట్టుబడి సాయం అందించనుంది. శాటిలైట్ సర్వే ఆధారంగాడ పంటలు వేసిన భూములను ప్రభుత్వం గుర్తిస్తోంది. ఈ నివేదిక ఆధారంగా పంట భూములకు మాత్రమే రైతు భరోసా డబ్బులు ఇవ్వనుంది. రైతుబంధు పథకంలో భాగంగా గతంలో ఎకరానికి రూ.5 వేలు అందించేవారు. ప్రస్తుతం రైతు భరోసా పథకం కింద ఎకరానికి ప్రభుత్వం రూ.6 వేలు అందిస్తోంది. యాసంగి సీజన్‌లో దాదాపు కోటిన్నర ఎకరాలకు డబ్బులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది

# దమ్ముంటే, నన్ను పట్టుకెళ్లండి


మన సాక్షి గొంతుక డెస్క్ ఒక కార్యక్రమంలో మదురో మాట్లాడుతూ.. "దమ్ముంటే, నన్ను పట్టుకెళ్లండి" అంటూ ట్రంప్‌కు సవాల్ చేశారు. దీని తర్వాతే, అమెరికా వెనిజులా రాజధాని కారకస్‌పై దాడులు చేసి మదురోను బంధించింది. అయితే, ఇప్పుడు మరో దేశాధినేత కూడా ట్రంప్‌ను సవాల్ చేస్తున్నాడు. కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో సోమవారం అమెరికా ఆపరేషన్‌ను తీవ్రంగా ఖండించారు. ఒక ప్రకటనలో " నన్ను వచ్చి పట్టుకోండి. నేను ఇక్కడే మీ కోసం వేచి ఉన్నాను" అని అన్నారు.

# తెలంగాణను తెచ్చిన మొనగాడు కేసీఆర్



మన సాక్షి గొంతుక డెస్క్ కేసీఆర్‌ను మల్ల మొలకెత్తనియ్యను' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి శపథం చేయడంపైనా కేటీఆర్ ఫైరయ్యారు. 'నువ్వేంది కేసీఆర్‌నుమొలకెత్తనియ్యకపోయేది' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. మీ కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు తెలంగాణను తొక్కిపట్టిందని, తెలంగాణను మొలకెత్తనివ్వమని విర్రవీగిందని, అసుంటి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను మొలిపించిన మొగోడు, మొనగాడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు.

# సోషల్ మీడియా పోస్టులపై నిఘా



మన సాక్షి గొంతుక డెస్క్ సోషల్ మీడియాలో కుట్ర పూరిత విద్వేష పోస్టులు పెట్టేవారిపై కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.సోషల్ మీడియా జవాబుదారీతనం, పౌరుల రక్షణను బలోపేతం చేయడం అనే అంశంపై రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మంత్రుల బృందం సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీ యాక్ట్ 2000 – సేఫ్ హార్బర్, బ్లాకింగ్ పవర్స్, ఐటీ రూల్స్ 2021 – కంప్లయన్స్ అండ్ ట్రేసబిలిటీ, డిపీడీపీ యాక్ట్– 2023 డేటా ప్రొటెక్షన్ ఫ్రేమ్ వర్క్, జ్యుడీషియల్ సేఫ్ గార్డ్స్ – ఫ్రెష్ స్పీచ్ & ప్రైవసీలపై చర్చించారు. ప్రభుత్వ నిర్ణయాలపై సద్విమర్శలను స్వాగతిస్తాం అన్నారు లోకేష్.. ఉద్దేశపూర్వక విద్వేష వ్యాఖ్యలను సహించం అన్నారు



## "చైనా మాంజా" ను అమ్మితే కఠిన చర్యలు తప్పవు:

మన సాక్షి గొంతుక న్యూస్ రామకృష్ణపూర్ : రామకృష్ణాపూర్ లోని పలు దుకాణాలను తనిఖీ చేసి, దుకాణ యజమానులకు ఉత్తర్వులు ఇచ్చిన ఎస్సై. భూమేష్ ఈ సందర్భంగా ఎస్సై.. భూమేష్ బి-జోన్ సెంటర్ మరియు రాజీవ్ చౌక్ లో గల దుకాణ యజమానులతో మాట్లాడి "చైనా మాంజా దారంను" ప్రభుత్వం నిషేదించిదని గతంలో పంతాగులు ఎగిరేసే సమయంలో "చైనా మాంజా దారం" వాడటం వలన చాలామంది ప్రజలు, వాహనదారులు గాయాలపాలైనరని కొంతమంది ప్రాణాలు సైతం పోగొట్టుకున్నారనీ, కావున రాబోవు సంక్రాంతి పండగ సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణశీలోనీ దుకాణ యజమానులు ఎట్టి పరిస్థితుల్లో కూడ "చైనా మాంజా దారం" అమ్మవద్దని హెచ్చరించారు అదే విధంగా పట్టణంలోనీ యువకులు, పిల్లలు పంతాగులు ఎగిరేసే సమయంలో ఎవరు కూడా "చైనా మాంజా దారం" వాడకూడదని, పండగను ప్రశాంతంగా, సుఖసంతోషాల మధ్యలో భద్రంగా జరుపుకువాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై. భూమేష్ తో పాటుగా పట్టణశీ లోని పలు దుకాణ యజమానులు, యువకులు మరియు హెడ్ కానిస్టేబుల్ జంగు, ఓంకార్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



మన సాక్షి గొంతుక /మద్దూరు మండలం సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామంలో ముస్త్యాల రాజవ్వ అనే మహిళ మృతి చెందడం జరిగింది నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ మృతురాలికి నలుగురు కుమార్తెలు ఉన్నారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి 10000=00 (పదివేలు రూపాయలు) హార్దిక సహాయం అందజేసిన గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ గారు ఈ కార్యక్రమంలో దీ=హా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటి యాదగిరి,గ్రామ ఉపసర్పంచ్ మంతెన భరత్, వార్డు సభ్యులు,రాగుల బాల్ నర్స్,మరియు దీ=హా పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

### డోన్గావ్ గ్రామంలో దగ్గరుండి పనులు చేపిస్తున్న

## సర్పంచ్ శ్రీనివాస్



మన సాక్షి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి06 కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని డోన్ గావ్ గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్ దగ్గరుండి ప్రజలకు, ఎలాంటి వ్యాధులు రాకుండా మురికి కాలువలను శుభ్రం చేయిస్తూ, అలాగే బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తూ, అంగన్వాడి కేంద్రానికి వెళ్లి బాలింతలకు, గర్భిణులకు, పిల్లలకు గుడ్లు పంపిణీ చేశారు. అలాగే వీధి వీధిన తిరుగుతూ వీధి బల్బులు పెట్టించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని నాపై నమ్మకం పెట్టి మా గ్రామస్తులు నన్ను వారి యొక్క అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించారు. మా గ్రామస్తులకు నా యొక్క కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మంచినీరు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నానని సర్పంచ్ మాట్లాడడం శ్రీనివాస్ మాట్లాడటం జరిగింది. అదేవిధంగా ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని దాన్ని నేను వెంటనే పరిష్కరిస్తారని ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడడం జరిగింది.

## మున్సిపాలిటీ ఎన్నికలో బిఆర్ఎస్ జెండా ఎగరాలి...



మన సాక్షి గొంతుక /తొర్రూర్ జనవరి 6.తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం ఆరో వార్డు బంజారా నగర్( దుబ్బ తండ ) లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం భూక్య అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి 6వవార్డు అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన వార్డు ఇన్చార్జి ఈదురు ఐలయ్య, పాల్గొని మాట్లాడుతూ.. తొర్రూర్ మున్సిపల్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలని వారు కోరారు, తోరూర్ పట్టణంలో గతంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో చేసిన పనుల తప్ప ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క పని మొదలు పెట్టలేదని ఇక ముందు కూడా వారు ఎలాంటి పనులు చేపట్టలేరని ఎద్దేవా చేశారు. రానున్న కాలంలో బిఆర్ఎస్ పార్టీ మాత్రమే అధికారంలోకి వస్తుందని కావున డివిజన్ ప్రజలు అందరూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అరిపిరాల మాజీ సర్పంచ్ గద్దల బిక్షపతి,మాజీ ఎంపీటీసీ మంగళపల్లి ఆశయ, ధరావత్ అరుణ బాలు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి రాయి శెట్టి ఉపేందర్, మంగళ పెల్లి నాగరాజు, ధరావత్ గణేష్, భూక్య శ్రీకాంత్,మంగళపల్లి సుధాకర్, మంగ్య, భూక్య ప్రియాంక, భూక్య సరోజ భూక్య సావిత్రి, భూక్య విజయ, భూక్య సుజాత, బుక్య పద్మ, భూక్య శ్రీలత, గిరిజన నాయకులు, మహిళలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ చేరిక



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట బిజెపి మండలఉపాధ్యక్షులు రాపల్లి చక్రపాణి బండనాగరం మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు కొప్పరపు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మరియు,కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు అనంతరం రా పెల్లి చక్రపాణి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి బలోపేతానికి, కృషి చేస్తానని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ కవిత రాజనర్సయ్య, గూడెంల ప్రభాకర్, రాపెల్లి జనార్ధన్, కొప్పురపు రాజేందర్ రెడ్డి, శివరాత్రి బాల ఎల్లయ్య, నల్ల రాజి రెడ్డి, భూసారాజు బాలయ్య, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రసులాబాద్ గ్రామాన్ని సందర్శించిన కొమురవెల్లి ఎంపీడీవో లక్ష్మప్ప



మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలం రసులాబాద్ గ్రామంలో కొమురవెల్లి మండల ఎంపీడీవో లక్ష్మప్ప గ్రామాన్ని సోమవారం రోజు సందర్శించి గ్రామంలో నర్సరీ లో గ్రామానికి సరిపడే మొక్కలు పెంచాలని సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ కి, సెక్రటరీకి సూచనలు ఇచ్చారు. కొమురవెల్లి నుండి అయినాపూర్ వెళ్లే రోడ్డు మార్గమధ్యలో గ్దుర్గమ్మ గుడి సమీపంలో కల్వర్టు కొద్ది రోజుల క్రితం వేసిన రోడ్డు బ్రిడ్జికి సమానంగా ఉన్నందున, అక్కడ ప్రమాదం పొంచి ఉన్నందున గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి అక్కడ ఇరుపక్కల వాళ్ళు నిర్మించడానికి, చుట్టూ రైలింగ్ నిర్మించడానికి తీర్మాంచడం జరిగింది. అట్టి పనిని సర్పంచ్ పూర్తి చేశారని సందర్శించిన ఎంపీడీవో. ఇలాంటి ప్రమాదవశాత్తుగా ఉన్న వాటిని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదర్శన్, మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, వార్డు సభ్యులు మల్లేశం, బౌధూర్, మంజుల, పరశురాములు, అశోక్, కిరణ్, శ్రీనివాస్, ఐలేని, మహిపాల్, సంతోష్, గ్రామ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి క్రికెట్ క్రీడోత్సవాలను విజయవంతం చేయండి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:సంక్రాంతి క్రికెట్ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని జాపాల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో జపాల భూదేవి నర్సింహ జ్ఞాపకార్థంగా సంక్రాంతి క్రికెట్ క్రీడోత్సవాలు జపాల శ్రీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు శ్రీనాథ్ తెలిపారు. నేటితో క్రికెట్ క్రీడలు ప్రారంభమై కనుమ పండుగతో ముగుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ మాట్లాడుతూ.. ఫైనల్ లో గెలిచిన జట్టుకు మొదటి బహుమతి రూ. 14,444 , ద్వితీయ బహుమతి రూ. 7,777 , తృతీయ బహుమతి రూ. 4,444 తో పాటుగా ఫీల్డ్ బహుకరుస్తామని తెలిపారు. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. గెలుపోటములూ సహజమని , గెలుపోటములు సమానంగా స్వీకరించాలని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. సంక్రాంతి క్రీడోత్సవాలలో విజయవంతం చేయాలన్నారు.



### కుటుంబ సమేతంగా సూర్య గిరి ఎల్లమ్మ దేవతను

## దర్శించుకున్న బజారు బిక్షపతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజారు బిక్షపతి కుటుంబ సమేతంగా మంగళవారం శ్రీశ్రీశ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవతను దర్శించుకొని ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ఎంతో భక్తిగా కొలిచే శ్రీ శ్రీ శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవతను దర్శించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రతి మంగళవారము ఎంతోమంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. అమ్మవారు కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాండు యాదవ్ కవిత; బాలమణి; రాణి తదితరులు పాల్గొన్నారు.




### 10వ తేదీన నర్సాపూర్ నియోజకవర్గ ఎస్సీ ఎస్టీ నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు

## ఆత్మీయ సన్మాన సభ

మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 6 నర్సాపూర్ నియోజకవర్గంలో జనవరి 10న నూతన ఎస్సీ ఎస్టీ సర్పంచు ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లకు దళిత సంఘాల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఉంటుందని అంబేద్కర్ దళిత సంఘాల మెదక్ జిల్లా నాయకులు కల్లూరి సంజీవ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి మాట్లాడుతూ ఇట్టి సమావేశంలో నర్సాపూర్ నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ సర్పంచులు ఉప సర్పంచ్ లో మరియు వార్డ్ మెంబర్ల సన్మాన సభ ఉంటుందని చెప్పారు ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ భక్కీ వెంకటయ్య డి బిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ దళిత సంఘాల రాష్ట్ర నాయకులు మరియు జిల్లా నాయకులు వస్తారని సంజీవ చెప్పారు సర్పంచులు మరియు వార్డ్ మెంబర్ తప్పకుండా హాజరు కాగలరని కోరారు సభా ప్రాంగణం తునికి నల్ల పోచమ్మ దేవాలయం వద్ద ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ దళిత సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు మన్నె బిక్షపతి దళిత సంఘాల నాయకులు ఉరట్ల శివ తాళ్ల ఆనంద్ హైమద్ నగర్ ఉప సర్పంచ్ గోవు యాదగిరి కాంగ్రెస్ నాయకులు దాడిగే నరేష్ బిజెపి నీరుడి మైపాల్ మరియు దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలి




**మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:** మండల పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కు నరసింహ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కమిటీ మండల కమిటీ ఎన్నికలు పూర్తయ్యే వరకు యాచారం మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో పాత అధ్యక్ష కార్యదర్శులే కొనసాగుతారని అన్నారు. రాబోయే జడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల్లో పార్టీ బీఫామ్ ఇచ్చిన అభ్యర్థులకు పార్టీ కార్యకర్తలు అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో చాలామంది కార్యకర్తలు ఇతర పార్టీ సర్పంచి అభ్యర్థులకు సపోర్ట్ చేసి గెలిపించడం జరిగింది.ఆ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రెండు మూడు భాగాలుగా విడిపోవడం జరిగింది. వారి మధ్యన మనస్పర్ధాలు ఏర్పడి గ్రామ శాఖ కార్యవర్గంపై మనస్పర్ధాలతో అధ్యక్ష కార్యదర్శులు మార్పిడి చేయాలన్న ఆలోచన సరైన పద్ధతి కాదన్నారు.గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ ఇకనుండి పార్టీ కండువా కప్పుకున్న పార్టీకి పని చేయాలని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ బీఫామ్ ఇచ్చిన వ్యక్తుల గెలుపు కోసం పాటుపడుతూ క్రమశిక్షణతో పనిచేయాలని కోరారు. మొండి గౌరెల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షున్ని మండల అధ్యక్షులు తెలవకుండా ఎలా గ్రామ కమిటీ వేశారని ప్రశ్నించారు. అలాగే మొండి గౌరెల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా సంఘం శ్రీను ను ఎన్నుకోవడం మండల అధ్యక్షులు తెలవకుండా ఎలా గ్రామ కమిటీ వేశారని ప్రశ్నించారు. మండల కమిటీ,జిల్లా కమిటీ ఆ ఎన్నిక చెల్లదని తెలిపారు. కొత్త కమిటీలు ఏర్పాటు చేసేంతవరకు మండలంలోని అన్ని గ్రామాలలో పాత కమిటీలు కొనసాగుతాయన్నారు.ఎవరైనా మండలంలో పార్టీ అధిష్టానానికి తెలియకుండా ఎలాంటి కమిటీలు వేసిన వాటిని రద్దు చేయడంతో పాటు ఎన్నికకు సహకరించిన వారిపై క్రమశిక్షణ చర్యలతో పాటు పార్టీ నుండి సస్పెండ్ చేయడం చేస్తామని అన్నారు. ఇకనుంచి మండలంలోని ప్రతి ఒక్కరు మండల పార్టీ కార్యవర్గం జిల్లా పార్టీ కార్యవర్గం ఆధీనంలోనే ప్రతి ఒక్కరు పని చేయాలని గుర్తు చేశారు. ఇట్టి విషయాన్ని మండలంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు అందరూ పాటించాలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు తిరుమలేష్,నాయకులు రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియామకం



**మన సాక్షి గొంతుక న్యూస్ మంచిరియల్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. శంషాబాద్ లో 3,4,5, తేదీల్లో ఘనంగా నిర్వహించిన 44వ రాష్ట్ర మహాసభల్లో ఈ నియామకం జరిగింది. రాష్ట్ర మహాసభలలో రావుల కృష్ణ గారు రాష్ట్ర అధ్యక్షులుగా, మాచర్ల రాంబాబు గారు రాష్ట్ర కార్యదర్శులుగా ఎన్నికైన అనంతరం, నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అందులో భాగంగా మంచిర్యాల చెందిన సంజయ్ ని రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ గారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా ప్రకటించడం జరిగింది.గతంలో నిర్వహించిన బాధ్యతలు కళాశాల అధ్యక్షుడిగా, నగర ఉపాధ్యక్షుడిగా, మంచిర్యాల నగర కార్యదర్శిగా సంజయ్ బాధ్యతలు నిర్వహించారూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా తన నియామకానికి సహకరించిన ఏబీవీపీ రాష్ట్ర శాఖకు, కరీనగర్ విభాగ్ పెద్దలకు మరియు ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థుల్లో జాతీయ భావజాల విస్తరణకు తన సమయాన్ని కేటాయించి విద్యార్థులను జాతీయవాదు లుగా తీర్చిదిద్దుతానని అన్నారు. సంజయ్ నియామకం పట్ల రాష్ట్రవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతుండగా మంచిర్యాల జిల్లాలోని ప్రముఖులు, పెద్దలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మన సాక్షి గొంతుక న్యూస్ మంచిరియల్ :** రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలంలో గల టోల్ ప్లాజా వద్ద 37 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు – 2026 పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో బెల్లంపల్లి ఎ.సి.పి. రవికుమార్, జాతీయ రహదారుల సంస్థ జి.ఎం.(టి) & పి.డి. కె.ఎన్. అజయ్ మణికుమార్ లతో కలిసి వాహనదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని, సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువత మరణానికి గురవుతున్నారని, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణంగా తెలుస్తుందని తెలిపారు. వాహనాన్ని వేగంగా నడపడం, పరిమితికి మించి లోడ్ తో ప్రయాణించడం కారణంగా వాహనాలు అదుపు తప్పుతాయని, అందువలన ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించడం, జాతీయ రహదారిపై వాహనాలను నిలుపుదల చేయడం, పశువులను రహదారిపైకి వదలడం చేయవద్దని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, తద్వారా ప్రమాదాలను నియంత్రించవచ్చని తెలిపారు. జాతీయ రహదారుల సిబ్బంది రహదారి నియమ, నిబంధనలను పాటించేలా వాహనదారులకు అవగాహన కల్పించాలని, రహదారులపై పని చేసే సిబ్బంది సైతం పని చేసే సమయంలో సేఫ్టీ కిట్స్ ధరించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సరైన కండిషన్ లో ఉన్న వాహనాన్ని మాత్రమే ఉపయోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ లో మాట్లాడవద్దని, ట్రాఫిక్ భద్రత నియమాలను పాటించాలని తెలిపారు. జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో తనిఖీలు చేపడుతున్నామని, రహదారులపై వేగ నియంత్రణ కొరకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచికలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## నేడు ప్రెస్ క్లబ్,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**మన సాక్షి రాయికల్ ప్రతినిధి/ రమాపతి రావు** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ఆర్ ఆర్ గార్డెన్ లో రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మాదక ద్రవ్యాల నిర్మూలన,యువత చైతన్యం అనే అంశం పై హైస్కూల్,ఇంటర్ ,డిగ్రీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు రాయికల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు వాసరి రవి,కడ కుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్ తెలిపారు.ఇట్టి కార్యక్రమం నకు జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్, డీస్పీ రఘుచంధర్ హాజరు కానున్నట్లు వారు తెలిపారు.




## బీ ఆర్ ఎస్ లో వార్డ్ మెంబర్ ల చేరిక

**మన సాక్షి గొంతుక/ధూళిమిట్ట మండలం** సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండల లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన పలుగురు వార్డ్ మెంబర్ లు నాచగొని చందు, నగేష్ ,లను జనగామ శాసన సభ్యులు డా , పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో ధూళిమిట్ట బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మంద యాదగిరి మండల మహిళ నాయకులు పద్మ మండల నాయకులు సాయిలు లక్ష్మయ్య ,మధు,అజయ్,శివ,తిరుపతి, పర్శారములు తదితరులు పాల్గొన్నారు




## జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో జీఎం డి.లలిత్ కుమార్ చేతుల మీదుగా లాంఛన ప్రారంభం

**గోదావరిఖని.పట్టణం మన.సాక్షి గొంతుక** సింగరేణి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కంపెనీ స్థాయి హాకీ క్రీడా పోటీలు జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలోప్రారంభమయ్యాయి. ఆర్జీ1 జీఎం డి. లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేసి టాస్ వేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూహాకీ పోటీలు క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం, క్రీడాస్ఫూర్తినిపెంపొందిస్తాయని తెలిపారు. గెలిచిన జట్లను ఫైనల్స్‌కు పంపి కోల్ ఇండియా స్థాయిలో పోటీలకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, సంఘ నాయకులు, వివిధ ఏరియాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఖని న్యాయవాదుల క్రీడా,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన-బార్ అసోసియేషన్ సభ్యులు

**గోదావరిఖని.పట్టణం.మనసాక్షి గొంతుక .**జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ గోదావరిఖని ఆధ్వర్యంలో క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు




ప్రారంభించిన శ్రీనివాసరావు, అదనపు జిల్లా న్యాయమూర్తి హాజరైన ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట్, సచిన్ రెడ్డి,రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ దుర్వ వెంకటేష్,ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయవాదులు నిరంతరం పని ఒత్తిడిలో ఉంటారని క్రీడలు మానసిక ఉల్లాసానికి ఒత్తిడిని దూరం చేయడానికి దోహదం చేస్తాయని ఈ క్రీడా కార్యక్రమాలు స్వర్గీయ గోషిక ప్రకాష్ న్యాయవాది స్మారకార్థం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తౌటం సతీష్ ,జనరల్ సెక్రెటరీ సంజయ్ కుమార్, ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య, క్రీడా మరియు సాంస్కృతిక కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్, సంయుక్త కార్యదర్శి ముచ్చకుర్తి కుమార్, కోశాధికారి ఉమర్, గ్రంథాలయ కార్యదర్శి పేర్క మనోహర్, కార్యవర్గ సభ్యులు పంగ శంకర్, శోభారాణి, శ్రీధర్, గాదె శ్రీలత, సభ, తబస్సుమ్, సీనియర్ న్యాయవాది చందాల శైలజ, గవర్నమెంట్ ప్లీడరు శాంతన్ కుమార్, గొర్రె రమేష్, గుర్రాల రాజేందర్, ఇరుగురాళ్ల మహేందర్, ఇరుగురాళ్ల సంతోష్, తదితర సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా భాగ్యలక్ష్మి మోటార్స్ మొదటి వార్షికోత్సవ వేడుకలు






**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**బోనకల్ మండల కేంద్రం వత్సవాయి రోడ్డునందు గలభాగ్యలక్ష్మి మోటార్స్ మొదటి వార్షికోత్సవం షోరూం లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ మరియు ఉప సర్పంచ్ బానోత్ కొండలు పాల్గొని కేక్ కట్ చేసి అనంతరం వినియోగదారులకు మోటార్ బైక్ లను అందజేశారు. బీపీ నాయక్,బానోత్ కొండలు మాట్లాడుతూ ఈ రోజు చాలా ప్రత్యేకమైన రోజు అని భాగ్యలక్ష్మి మోటార్స్ మొదటి వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రారంభరోజు నుంచి ఇప్పటివరకు మీరు చేసిన ప్రయాణం అద్భుతం. మొదట్లో చిన్న బృందంతో ప్రారంభమైన ఈ సంస్థ,మీ అందరి సహకారం,కష్టం మరియు నమ్మకంతో ఈ రోజు ఇక్కడికి చేరుకుంది. ఈవి బైకుల వలన పెట్రోల్ ఖర్చు తగ్గి డబ్బు ఆదావుతుందని అంతేకాకుండా పొల్యూషన్ రహిత వాతావరణంలో కల్పించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కస్టమర్లు మీ పైన పెట్టిన విశ్వాసం,సిబ్బంది చూపిన అంకితభావం ఇవన్నీ మీ విజయానికి మూలస్తంభాలు. మీ సేవలు,నాణ్యత మరియు కస్టమర్ సంతృప్తికి ప్రాధాన్యత ఇవ్వడం వల్లే సంస్థ ఈ స్థాయికి చేరుకున్నది. భాగ్యలక్ష్మి మోటార్స్ పేరులోనే భాగ్యం,లక్ష్మి ఉన్నాయి. అదే మనకు దొరికింది. మీ అందరి ఆశీర్వాదం,మద్దతుతో ఈ మొదటి సంవత్సరంలో మీరు ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. కానీ వాటిని అధిగమించి ముందుకు సాగారు. ఇది మీ బృందం యొక్క బలం,ఐక్యతకు నిదర్శనం. భవిష్యత్తులో మరింత ఎదగాలి,మరిన్ని కస్టమర్లకు మంచి సేవలు అందించాలి. కొత్త ఆలోచనలు,కొత్త సేవలతో సంస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఈ వి షోరూమ్ నిర్వహిస్తున్న తోటపల్లి రమేష్ భాగ్యలక్ష్మి లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రావినూతల గ్రామ సర్పంచ్ భూక్యా బద్రు నాయక్,మధిర గాంధీపథం కన్వీనర్ పాసంగులపాటి కోటేశ్వరరావు,సీపీఎం మండల నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు,సీపీఎం గ్రామ కార్యదర్శి,వార్డు సభ్యులు ఉప్పర శ్రీను,రిటైర్డ్ ఆఫీసర్ సెలేరు,గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ లో సన్మానం పొందిన జనగామ యువకవి

# చిలుమోజు సాయికిరణ్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ లో జరిగిన 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో జనగామ జిల్లాకు చెందిన యువ కవి, సంగీత దర్శకుడు చిలుమోజు సాయికిరణ్ ను ఘనంగా సన్మానించారు. గుంటూరు జిల్లా శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణంలో గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన సభలు నిర్వహించారు. తెలుగు సంఘాల సమన్వయకర్త కొల్లి రమావతి పర్యవేక్షణలో "ప్రతీ నోట తెలుగు మాట" అనే శీర్షికన శ్రీ జాషువా కరుణశ్రీ వేదికపై జరిగిన కవిసమ్మేళనంలో తెలంగాణ నుండి చిలుమోజు సాయికిరణ్ కవితా గానం చేసి ప్రముఖుల ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్ మెడల్ శాలువతో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో యువ కవులు రవి, శ్రీకాంత్,హరీష్,భాను తేజశ్రీ, తేజస్విని తదితరులు పాల్గొన్నారు. జనగామ కళా సాహితీ సంస్థలు సాయికిరణ్ కు అభినందనలు తెలిపారు.



## రైతు కూలీల యోగక్షేమాలను తెలుసుకున్న- రాజు

# ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్

**రామగుండం పట్టణం. మన సాక్షి .గొంతుక .** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండలంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ విస్తృత పర్యటన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారి సతీమణి మనాలి ఠాగూర్ మాట్లాడుతూ రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాలను సందర్శించి గ్రామంలోని రైతులు, రైతు కూలీలు,వృద్ధులు,యువత,మహిళల ను కలుసుకొని వారి యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆయా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, గ్రామంలో ఏవైనా సమస్యలు ఉన్నట్టయితే వాటిని వెంటనే మన శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం పెట్రోల్ బంకులో పనిచేస్తున్న మహిళ ల ను కలిసి మాట్లాడి ప్రతి మహిళా లు కూడా మిమ్మల్ని ఆధార్శంగా తీసుకోని మిగత వారు కూడా ముందుకు వెళ్లాలని మహిళ లకు చూసించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి రామగుండం శాసనసభ్యులు ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటూ సానుకూలంగా స్పందించి మీ సమస్యకు తక్షణమే పరిష్కారం చూపుతారని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్, బ్రాహ్మణపల్లి సర్పంచ్ గద్దల ప్రమీల- రాజయ్య, గోలివాడ సర్పంచ్ చంద్రారెడ్డి, ఆకనపల్లి సర్పంచ్ గాదె స్రవంతి- సుధాకర్, కాంగ్రెస్ పార్టీ రెండు మండలాలకు కోఆర్డినేటర్ గాదె సుధాకర్, టి టి ఎస్ అంతర్గం ఉప సర్పంచ్ ఉష, అంతర్గం మండలం కాంగ్రెస్ పాఎర్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఏకరూప దుస్తులు పంపిణీ

# చేసిన సర్పంచ్ మంద కరుణ



**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్** మండలం గోవిందపురం ఎల్ గ్రామంలో సర్పంచ్ మంద కరుణ మంగళవారం ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి,అంగన్వాడి టీచర్ ఎచ్చు విజయ,నాలుగో వార్డ్ మెంబర్ జెట్టెం వీరబాబు, ముత్తారపు కరుణ,షేక్ లాల్ బి,ఆదూరి ఇందిరా,జీ ప్రమీల, అంగన్వాడీ ఆయా నారపోగు శిరీష. చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులు ఐక్యమత్యంగా గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి




**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 6 మెదక్** జిల్లా సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షునికి చంద్రం గౌడ్ కు హార్దిక శుభాకాంక్షలు. తెలిపిన జర్నలిస్టులు జిల్లా మండల మద్దతు తెలిపిన సర్పంచులకు ప్రత్యేక హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా పార్టీ నాయకుల సహకారం ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను నూతన సర్పంచులు ఏకాభిప్రాయంతో కలిసికట్టుగా ఐకమత్యంగా గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు జిల్లా సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షుడిగా పీఠం దక్కినందుకు హర్షం వ్యక్తం చేసిన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు జిల్లాలో గ్రామాల అభివృద్ధికి అన్నివేళలా కృషి చేస్తా గ్రామ సర్పంచుల సమస్యల పట్ల నైతికంగా బాధ్యతయుతంగా ఉంటూ పరిష్కరిస్తానన్నారు జిల్లాలో అర్హత కలిగిన అందరికీ సంక్షేమ పథకాలను అందించేలా నిరంతరం కృషి చేస్తామన్నారు ఈ సత్కారంలో సీనియర్ జర్నలిస్ట్ (సిజిఆర్) రమేష్ రవీందర్ మరియు జక్కి బాయ్ తదితరులు పాల్గొన్నారు



## ప్రమాదాల నివారణకు కృషి: సిఐలు వీరబాబు గౌడ్, సతీష్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)** ప్రతి ఒక్క వాహనదారుడు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని మోకిల, చేవెళ్ల సిఐలు వీరబాబు గౌడ్, సతీష్ అన్నారు. మంగళవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని దొంతానపల్లిలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను మోకిల పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గల ఇక్ఫాయ్ కళాశాల బస్సు డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. సిఐలు మాట్లాడుతూ ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి డ్రైవర్లు కృషి చేయాలి అన్నారు. అదేవిధంగా వాహనాలు నడిపించే ప్రతి ఒక్కరు ఫీట్ గా ఉండాలని, తమ ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి సూచించారు. పోలీసు, ట్రాఫిక్ సిబ్బంది వాహనాల డ్రైవర్లు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎస్సైలు కోటేశ్వరరావు, పద్మ పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ లో చేరిక

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/, బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లా బచ్చన్నపేట బిజెపి మండలఉపాధ్యక్షలు రాపల్లి చక్రపాణి బండనాగరం మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు కొప్పురపు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మరియు,కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు అనంతరం రా పెల్లి చక్రపాణి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి బలోపేతానికి, కృషి చేస్తానని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ కవిత రాజనర్సయ్య, గూడెంల ప్రభాకర్, రాపేల్లి జనార్ధన్, కొప్పురపు రాజేందర్ రెడ్డి, శివరాత్రి బాల ఎల్లయ్య, నల్ల రాజి రెడ్డి, భూసారాజు బాలయ్య, మానేపల్లి రమేష్ బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వట్టిపల్లి గణేష్,దేశగాని సాయి తేజ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలు హైదరాబాద్ లోని శంషాబాద్ జిల్లాలో




ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ రాష్ట్ర మహాసభలలో జనగామ జిల్లా నుండి ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వట్టిపల్లి గణేష్,దేశ గాని సాయి తేజను నియమిస్తున్నట్టు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రావుల కృష్ణ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు రావుల కృష్ణ మాట్లాడుతూ గణేష్ మరియు సాయి తేజ ఇద్దరు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా ఉంటూ అనేక ఉద్యమాలు నిర్వహించారని అన్నారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మరియు ఏబీవీపీ సైద్ధాంతిక నిర్మాణంలో క్రియాశీలకంగా పని చేసినందున రాబోయే రోజుల్లో ఏబీవిపిని మరింత బలోపేతంకి కృషి చేస్తారని ఆశిస్తూ వారిద్దరినీ రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకున్నామని అన్నారు.నూతనంగా ఎన్నికైన గణేష్ సాయి తేజలకు రాష్ట్ర అధ్యక్షులు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గణేష్ మరియు సాయితేజ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గంలోకి చోటు కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణన్న కు రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.మరియు మా యొక్క ఎన్నికలకు సహకరించినటువంటి ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ గుంటుపల్లి కార్తీక్ కు మరియు రాష్ట్ర నాయకులు తోట హృతిక్ సాయి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.నూతనంగా ఎన్నికైన ఇరువురికి జనగామ జిల్లా ఏబీవీపీ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# పొరపాటుల్లేని తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరం జిల్లాకలెక్టర్



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 6** ఐడిఓసి కార్యాలయంలో మంగళవారం పురపాలక తుది ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించిన పొలిటికల్ పార్టీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.మున్సిపల్ ఎన్నికల త్వరలోనే జరిగే అవకాశాలు ఉన్నందున ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా తుది ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితాలో బోగస్ ఓటర్లు ఉండరాదని, అదే సమయంలో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి తప్పిపోకూడదని అన్నారు.ఓటరు జాబితా స్వచ్ఛత ఖచ్చితత్వం ప్రజాస్వామ్యానికి కీలకమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా..ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులపై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని, ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.సవాలుతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను ఎంతో అప్రమత్తతో నిర్వహించాలన్నారు.అనంతరం వివిధ పొలిటికల్ పార్టీ ప్రతినిధులు ఓటర్ జాబితాలో అభ్యంతరాలను లేవనెత్తిన అంశాలను కలెక్టర్ సమాధానాలతో నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, డిపిఓ యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,మున్సిపల్ కమిషనర్స్,వివిధ పొలిటికల్ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా పరిధిలో చైనా మంజా పూర్తిగా నిషేధం

**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 6** మెదక్ జిల్లా పరిధిలో చైనా మంజాను పూర్తిగా నిషేధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు,



తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ఉల్లంఘిస్తూ చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా లేదా దాని వల్ల ఎవరికైనా ప్రమాదం సంభవించినట్లయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని, జిల్లా వ్యాప్తంగా సీసీఎస్ పోలీసుల, స్థానిక పోలీస్ల ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారయ్యే చైనా మంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగించడంతో పాటు, ప్రజలు, వాహనదారులు, పక్షులకు ప్రాణాపాయం కలిగించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.గతంలో చైనా మంజాతో గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, కొన్నిసార్లు గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడా తీవ్రంగా గాయపడిన ఘటనలు నమోదయ్యాయని తెలిపారు. ఈ కారణాల దృష్ట్యానే చైనా మంజాపై సంపూర్ణ నిషేధం విధించబడిందని జిల్లా ఎస్పీ వివరించారు.చైనా మంజా విక్రయాలు, వినియోగంపై పర్యావరణ పరిరక్షణ చట్టం1986 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఎక్కడా చైనా మంజా విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజలు చైనా మంజాను ఉపయోగించకుండా, ఎవరికీ హాని కలగని సాధారణ దారాలతో గాలిపటాలు ఎగురవేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. గాలిపటాలు ఎగురవేసే వారు తప్పనిసరిగా కరెంట్ స్థంభాలకు దూరంగా, మైదానాలు వంటి సురక్షితమైన ప్రదేశాల్లోనే గాలిపటాలు ఎగురవేయాలని సూచించారు. అలాగే బిల్డింగులపై నుంచి గాలిపటాలు ఎగురవేసే వారు తగిన భద్రతా చర్యలు పాటించి అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు.ఎవరైనా చైనా మంజా విక్రయాలు లేదా వినియోగం గమనించినట్లయితే వెంటనే డయల్100కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.



# పేద విద్యార్థులకు చలి నుండి రక్షణగా 200 బ్లాంకెట్స్

**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 6** శ్రీ వెంకటేశ్వర కాయిరూ ప్రొడక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ కుమార్ సేవలను కొనియాడిన కలెక్టర్పేద విద్యార్థుల సంక్షేమం కోసం చలి నుండి రక్షణగా విద్యార్థులకు ఉపయోగపడే బ్లాంకెట్స్ అందించి తోడ్పాటు అందించిన శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వర్క్స్ (ఫ్యాక్టరీచిన్నాశివనూర్ గ్రామం, చేగుంట మండలం, మెదక్ జిల్లా – వారి సేవలు అభినందనీయమని కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిఎం ఇండస్ట్రీ జి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ కుమార్ మలాని, 200 బ్లాంకెట్స్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల సంక్షేమానికి వారికి ఉపయోగపడే చలి రక్షణగా బ్లాంకెట్స్ అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో మరికొంతమంది ముందుకు వచ్చి బ్లాంకెట్స్ అందించినట్లయితే వెంటనే పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రకాష్ రావు,వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ జిఎం లక్ష్మీనారాయణ, మేనేజర్ జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ ఉపసర్పంచులకు ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానం.




**మన సాక్షి గొంతుక జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి 06** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో జుక్కల్ మండల నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం రోజున నూతన సర్పంచులకు, ఉప సర్పంచ్ లకు, ఘనంగా శాలువతో సన్మానించి మిఠాయిలు తినిపించి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ మీమీ గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందు ఉంచాలని అలాగే మీపై నమ్మకం పెట్టి మీ గ్రామస్తులు మీ గ్రామ ప్రజలు మీకు ఓటు వేసి గెలిపించారు. వారి నమ్మకం మీరు నిలబెట్టుకోవాలని అలాగే ఎల్లవేళలా మీ గ్రామస్తులకు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ఏదైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కరించాలని మీతో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి కూడా ఉంటారు కాబట్టి ఒకరికి ఒకరు కలిసిమెలిసి ఉండి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడడం జరిగింది. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ లకు ఘనంగా సన్మానించడం జరిగింది. అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా అటవీ శాఖ సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్

# బ్లాంకెట్స్ అందజేత

**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 6 మెదక్** జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ గారి సూచన మేరకు మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో డీఎఫ్ఓ జోజి ఆధ్వర్యంలో, ఎఫ్ ఆర్ వో లు, మెదక్ మనోజ్ కుమార్, తూప్రాన్ అంబర్ సింగ్, విద్యాసాగర్, శంకర్, వికాస్ ఎఫ్ఆర్ఓ లతో కలిసి డిఎఫ్ఓ జోజి 15 బ్లాంకెట్స్ అందించారు. తదుపరి ఎస్ జి టి యు మెదక్ జిల్లా ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు 130 బ్లాంకెట్ లను మన ఎస్ జి టి యు సభ్యుల సహకారంతో జిల్లా కలెక్టర్ గారికి కలిసి అందజేయడం జరిగింది..

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం, జిల్లా అధ్యక్షుడు జింక అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్, వివిధ మండలాల బాధ్యులు ఉపేందర్, గాంధీ, సురేష్, పరశురామ్, వెంకటేష్, రాములు, మొదలైన వారు పాల్గొన్నారు



## ఐ పి ఎస్ శ్రీ శానావాజ్ ఖాసీం ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్

# అసోసియేషన్

**చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు జనవరి 6**
మెదక్ జిల్లా, చేగుంట మండలం, మంగళవారం నాడు ఐ పి ఎస్, డీసీఏ డైరెక్టర్ జనరల్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణ శ్రీ షానావాజ్ ఖాసీం, స్టేట్ డి సి ఏ జాయింట్ డైరెక్టర్ శ్రీ రామ్ దాన్ డిసిఏ హెడ్ ఆఫీస్ లో మర్యాద పూర్వకంగా కలవనైనది. వీరికి తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పక్షాన శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడమైనది. అలాగే వారు టిటిసిడిఏకు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి తోడుపునూరి రాజు కోశాధికారి పెండెం కృష్ణ కుమార్ లకు శుభాకాంక్షలు తెలియజేసినారు. తెలంగాణలోని 48 వేల మెడికల్ షాప్ ల సమస్యలను, ఏమైనా ఉన్నచో దృష్టికి తీసుకు రాగలరని తెలిపినారు, అలాగే వాటిని సానుకూలంగా స్పందించి సమస్యలను తీరుస్తామన్నారు అలాగే స్పురియాస్ మెడిసిన్స్ మీద కూడా ఏమైనా సమాచారం ఉన్నచో మా డిపార్ట్మెంట్ కు తెలియజేయగలరని టిటిసిడి ఏ ను కోరినారు. దీనికి మన టిటిసిడి సానుకూలంగా స్పందించి మీకు సహకరిస్తామని తెలియజేసినారు.

## గృహలక్ష్మి కి ఇందిరమ్మ ఆశీర్వాదం కాంగ్రెస్

# ఒక అబద్ధపు హామీ...ఒంటేరు చక్రి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 6**
హైదరాబాద్ గత ప్రభుత్వం లో నిజమైన పేదలను గుర్తించి వారికి ఇండ్లు కేటాయించిన సంగతి తెలిసిందే కానీ అబద్ధపు హామీలు, 6 గ్యారెంటీ లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి వారికి నచ్చిన వారికే ఇండ్లు ఇచ్చి పేద ప్రజల గూడు లలో కూడా రాజకీయాలు చేసి ఇండ్లు కట్టుకుని నీడ కోసం గూడు లేని పేద ప్రజలను కాదని అనర్హులైన వారి కార్యకర్తలకు ఇండ్లు కేటాయించి ప్రజలను మోసం చేశారు..ఈ విషయం లో గతం లో అధికారులకు మరియు జిల్లా కలెక్టర్ కు కంప్లైంట్ ఇచ్చిన ఫలితం లేకుండా దళారులకు కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ అని బోగస్ నాయకుల చేతిలో పేదప్రజలు ఆగం అయ్యారు.మళ్ళీ తిరిగి ఇదే దొంగ హామీలతో ఇందిరమ్మ ఇండ్లు గృహలక్ష్మి వచ్చినవారికి కూడా ఇస్తామని ప్రగల్భాలు పలకడం రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కోసమే అని పేర్కొన్నారు.ప్రజలు నమ్మి మోసంపోవద్దు అని నియోజక వర్గం అభివృద్ధి కోసం ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి ఎక్కువ పేద ప్రజలకి న్యాయం చేసే నాయకులు మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని ఆయన కోరడం జరిగింది.

# కొండగట్టు లో కొండంత భక్తులు

మనసాక్షి/మల్యాల ప్రతినిధి, ఎన్, శ్రీనివాస్మల్యాల మండలం ముత్యంపేట-కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఆలయానికి భక్తులు పోటెత్తారు మేడారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా మంగళవారం ఆలయానికి రాష్ట్ర నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు బేతాళ స్వామి ఆలయం రామాలయం దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తులు లడ్డూ ప్రసాదం కౌంటర్ దగ్గర అధిక సంఖ్యలో క్యూ కట్టారు భక్తులు విశేషంగా తరలివచ్చారు ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షిస్తున్నారు.




# సి పి ఐ శత వార్షికోత్సవ సభను విజయవంతం చేయండి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 6** హైదరాబాద్ సిపిఐ 1925 డిసెంబర్ 26 న లక్నో.... ఉత్తర ప్రదేశ్ లో స్థాపించబడినదని భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్రం, సోషలిజం స్తాపనే లక్షంగా ఏర్పడిందని బ్రిటిష్ ప్రభుత్వం కు వ్యతిరేకంగా పోరాటం సాగించింది, సమాజంలోని అన్ని వర్గాల సమస్యలు రైతులకుదున్నేవాడికే భూమి హక్కు , కార్మిక వర్గానికి 44 చట్టాలు, గ్రామీణ ప్రజలను దోపిడి నుండి విముక్తిని కలిగించి బ్యాంకులు జాతీయ కరణ సాధించిందని అన్నారు. రాజభరణాల రద్దు కై పోరాడి 10 లక్షల ఎకరాలను తెలంగాణ ప్రాంతంలో పేద ప్రజలకు పంచిందని అన్నారు. ప్రజలకు ప్రతి హక్కు సిపిఐ పోరాట ఫలితంగా వచ్చిందని అన్నారు. కాబట్టి సిపిఐ ని బలోపేతం చేయాలని అన్నారు. భారతదేశంలో జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన ఘన చరిత్ర సిపిఐది అని ,, ఇవాళ భారతదేశంలో ప్రతి పౌరుడు అనుభవిస్తున్న ప్రభుత్వ సౌకర్యాలు సిపిఐ పార్టీ చేసిన ప్రజా ఉద్యమాల వల్లనే ప్రభుత్వాలు కళ్ళు తెరిచి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నాయని ఉదాహరణకు ఇన్పుట్ సబ్సిడీ కోసం సిపిఐ అనుబంధ రైతు సంఘం చేసిన పోరాటం వల్లనే ఈరోజు రైతుబంధు లాంటి రైతు భరోసా లాంటి కార్యక్రమాలను పాలకులు చేపట్టారని ఒంటరి మహిళలకు పెన్షన్ ఇవ్వడం కూడా సిపిఐ పోరాట ఫలితమేనని దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలకు జీవన భృతి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం కూడా సిపిఐ పార్టీ చేసిన పోరాటం వలన దేశంలోని కోట్లాదిమంది ప్రజలు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు ఎంతో లబ్ధి చేకూరిందని ఆర్థికంగా వారికి ఎంతో ఊతమిచ్చిందని ఆయన గుర్తు చేశారు ఖమ్మం శత వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని ఆయన తన ప్రకటన లో కోరారు.

# కేటీఆర్ చేతుల మీదుగా కండువా కప్పుకున్న అల్వాల ఎల్లయ్య




**మన సాక్షి గొంతుక ప్రతినిది** తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వదిలి వెళ్లాల్సిన పరిస్థితి రావడం తన జీవితంలో అత్యంత బాధాకర ఘట్టమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆల్వాల ఎల్లయ్య అన్నారు. జనగామలో కేటీఆర్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కొందరీ రాజకీయ కుట్రలు, అంతర్గత అవమానాల కారణంగా తాను పార్టీని విడిచి బీఆర్ఎస్ వైపు అడుగులు వేయాల్సి వస్తోందని స్పష్టంచేశారు.పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా నిబద్ధతతో పనిచేసినా, తనను పదే పదే అవమానాలకు గురిచేశారని అల్వాల ఎల్లయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన తమలాంటి నాయకులను పక్కనబెట్టి, స్వార్థ రాజకీయాలకు పెద్దపీట వేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎక్కడ అభివృద్ధి కనిపిస్తే అక్కడే ప్రజలు నిలబడతారని, అభివృద్ధికి తొలి అడుగు బిఆర్ఎస్‌లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ద్వారా కనిపిస్తోందని అందుకే టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లడం జరిగిందని తెలియజేశారు. ప్రజల ఆశయాల కోసం, ఆత్మగౌరవం కోసం ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తనలాంటి నిజాయితీగల కార్యకర్తలను కోల్పోతున్నా ఆత్మపరిశీలన చేసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని దెబ్బలు తప్పవని ఆయన వ్యాఖ్యానించారు.

